కొల్లూరి సోమశంకర్

ఇంతలో ఆయన సెల్ మోగింది. ఆ ఫోన్ గొప్పతనం గురించి అవతలి వాళ్ళకి వినిపిస్తున్నాడాయన. నేనదేమీ పట్టించుకోకుండా కిటికీలోంచి బయటకు చూడసాగాను. మాట్లాడడం ముగించి, మళ్ళీ నాకేసి చూశాడాయన. ఏమనుకున్నాడో ఏమో, లేచి ముందుకు వెళ్ళి నిలుచున్నాడు. వెకుతూ వెకుతూ, 'రోజుల తరబడి బట్టలు ఉతుక్కోకుండా బస్సులెందుకు ఎక్కుతారో అర్థం కాదు' అంటూ ఆయన గొణగడం వినిపించింది.



# రూపం!

నేనో స్వచ్ఛంద సంస్థలో డాక్యుమెంటేషన్ ఆఫీసర్‌గా పని చేస్తాను. నాది ఫీల్డ్ బేస్డ్ ఉద్యోగం కాదు. కాని అప్పుడప్పుడు అవసరమైతే ఫొటోల కోసం ఫీల్డుకి వెళ్ళాల్సి ఉంటుంది. మూడు రోజుల క్రితం ఒక మూడు గంటల పని కోసం ఫీల్డ్ ఏరియాకి వెళ్లి, అనుకోని పరిస్థితులలో అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. రాత్రి ఉండాల్సి వస్తుందని అనుకోలేదు. కాబట్టి వేరే బట్టలేవీ తీసుకెళ్లలేదు. ఆ గ్రామాల నుంచి తిరిగి హైదరాబాద్‌లోకి అడుగుపెట్టేసరికి, నా అవతారం చాలా దారుణంగా తయారైంది. బట్టలు మాసిపోయి, గడ్డం పెరిగిపోయి చూడడానికి చాలా వికారంగా ఉన్నాను. ఆఫీసులో ఇవ్వాల్సిన కాయితాలు ఇచ్చేసి, డిజిటల్ కెమేరాతో తీసిన ఫొటోలను కంప్యూటర్‌లోకి ఎక్కించి, కెమేరాను, క్యాష్ బ్యాలెన్సుని అప్పజెప్పేసి, ఇంటికి బయల్దేరాను. ఆటోలు స్ట్రైకట. దాంతో 49 నెంబర్ బస్సు ఎక్కడం కోసం, రాజ్‌భవన్ బస్‌స్టాపు దగ్గర నిలబడ్డాను. ఎంతసేపటికీ బస్సు రావడం లేదు. సెట్విన్ బస్ ఒకటి వచ్చింది కానీ, అది మరీ రద్దీగా ఉంది. నాకు జనాలను తోసుకుంటూ పోయి ఎక్కేయడం చేతకాదు. కొంచెం ఆలస్యం అయినా, కాస్త జనం తక్కువగా ఉండే బస్సే ఎక్కుతాను.

ఇంతలో ఒక పెద్ద మనిషి బస్టాండులో నా పక్కన నిలబడ్డాడు. ఖద్దరు బట్టలలో మాంచి టిప్ టాప్‌గా ఉన్నాడు. సెల్‌ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

"అవున్రా! కొత్త సెల్ కొన్నాను. ఇది లేటెస్ట్ మోడల్. ఫొటోలు, వీడియో తీయొచ్చు. ఎఫ్.ఎం. కూడా ఉంది. తొమ్మిది వేలెట్టి కొన్నా. ఆ ఆ, బిల్లు, గ్యారంటీ కార్డు అన్నీ తీసుకున్నాలే. అబ్బే ఇంకెంత, ఇంకో రెండు రోజులు.... బుధవారం రాత్రి రైలుకి బయల్దేరుతా. మంచిది. ఉంటా" అంటూ సంభాషణ ముగించాడు. ఇంతలో ఓ బిచ్చగాడొచ్చి చిల్లర అడిగాడు. నేను లేదన్నట్లు సైగ చేశాను. ఆయనేమో, "పో, పోవయ్యా, ధుబ్బులేవీ చెట్లకు కాయడం లేదు" అంటూ ఛీదరించుకున్నాడు. బస్ ఇంకా రాలేదు. ఆయన నాకేసి చూశాడు.

"ఈ టైంలో బస్ ఉందా?" అని అడిగాడు.

హైదరాబాద్‌లో సిటీబస్సులు టైంకి రావన్న సంగతి అతనికి తెలిసినట్లు లేదు.

"టైమంటూ ఉండదు. ఎప్పుడొస్తే అప్పుడెక్కడమే" అన్నాను నేను.

"నువ్వెక్కడ దాకా వెడతావు?" అడిగాడాయన.

"ఇందిరా నగర్"

"అంటే సికింద్రాబాదు కన్నా ముందా, తర్వాతా?"

"సికింద్రాబాద్ వెళ్ళి, అక్కడి నుంచి ఇంకో బస్ ఎక్కాలి"

హఠాత్తుగా ఆయన నన్ను ఎగాదిగా చూశాడు. ఏమనుకున్నాడో ఏమో మాట్లాడడం ఆపేశాడు. కాసేపయ్యాక, 49A వచ్చింది. కాస్త ఖాళీగానే ఉంది. ఇద్దరం ఎక్కాం, చివరి వరుసలో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయి. కిటికీ చివర సీట్లో నేను, నా పక్కన ఆయన కూర్చున్నాము. సీటు ఖాళీగానే ఉన్నా, ఆయన నాకు దూరంగా ఇరుక్కుని కూర్చున్నాడు. బహుశా, నా మాసిన బట్టలని, పెరిగిన గడ్డాన్ని చూసి అసహ్యించుకుంటున్నాడేమోనని నాకనిపించింది. బస్ కదిలి మేరీ స్టెల్లా కాలేజీ స్టాపు దగ్గర ఆగింది. కొంత మంది అమ్మాయిలు, అబ్బాయిలు ఎక్కారు.

ఇంతలో ఆయన సెల్ మోగింది. ఆ ఫోన్ గొప్పతనం గురించి అవతలి వాళ్ళకి వినిపిస్తున్నాడాయన. నేనదేమీ పట్టించుకోకుండా కిటికీలోంచి బయటకు చూడసాగాను. మాట్లాడడం ముగించి, మళ్ళీ నాకేసి చూశాడాయన. ఏమనుకున్నాడో ఏమో, లేచి ముందుకు వెళ్ళి నిలుచున్నాడు. వెకుతూ వెకుతూ, 'రోజుల తరబడి బట్టలు ఉతుక్కోకుండా

బస్సులెందుకు ఎక్కుతారో అర్థం కాదు' అంటూ ఆయన గొణగడం వినిపించింది.

ఇంతలో సిగ్నల్ దగ్గర బస్ ఆగడం, కొంత మంది ఎక్కడంతో కండక్టర్ 'లోపలికి నడవండి' అంటూ అరవసాగాడు. రద్దీ ఎక్కువై, జనాలు ఒకరినొకరు నెట్టుకోసాగారు. ఓ యువకుడు ఎర్రపూల టీ - షర్టు జీన్సుతోను, నల్లకళ్లద్దాలతోనూ, ఐ-పాడ్‌తోను స్టైల్‌గా అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ అబ్బాయి వంటి మీది నుంచి వస్తున్న 'యాక్స్' పరిమళం బస్సంతా వ్యాపించింది. ఒక చోట స్థిరంగా ఉండకుండా, ఆ అబ్బాయి అటూ ఇటూ తిరగసాగాడు. ఇంతలో యశోదా హాస్పిటల్ స్టాపు వచ్చింది. బస్సు పూర్తిగా ఆగకుండానే, ఆదరాబాదరాగా దిగేసి రోడ్డు మీద జనాలలో కలిసిపోయాడా అబ్బాయి. కుర్రాళ్ళు రన్నింగ్ బస్ దిగడం, హైదరాబాద్‌లో సర్వసాధారణం. అందుకని బస్‌లో వాళ్ళెవరూ ఆ విషయానికంత ప్రాముఖ్యతనివ్వలేదు.

బస్సు కొంచెం ముందుకెళ్ళిందో లేదో, "సార్! కండక్టర్ గారు!! ఒక్కసారి బస్సాపండి. నా సెల్ ఫోన్ కనపడడం లేదు. కింద పడిపోయినట్లుంది" అంటూ అరిచాడా పెద్దమనిషి, బస్సు కాస్త నెమ్మదిగా వెళ్ళసాగింది.

"సార్! మీ సీట్ కిందేమన్నా పడిందేమో చూడండి. అంటూ ఆయన బతిమాలసాగాడు. అందరూ కిందికి తొంగిచూశారు. కాని ఎక్కడా కనపడలేదు. బస్సంతా వెతికాం. అయినా దొరకలేదు.

నేను నా పాత మోడల్ సెల్ తీసి, "మీ నెంబర్ చెప్పండి. ట్రై చేస్తాను. రింగయితే, ఇక్కడే ఎక్కడో ఉన్నట్లు. స్విచ్ ఆఫ్ అయితే మాత్రం ఎవరో కొట్టేసినట్లే" అని అన్నాను. పాపం ఆయన గబగబా నెంబరు చెప్పాడు. నేనా నెంబరుకి డయల్ చేశాను. ఊహించినట్లే స్విచ్‌డ్ ఆఫ్ అని జవాబొచ్చింది. ఇంకో ఇద్దరు కూడా ప్రయత్నించారు. వారికీ అదే జవాబు. తన ఫోన్‌ని దోచేశారని ఆయనకి అర్థమైంది. ఎవరు తీసుంటారనే దానిపైన చర్చ మొదలైంది. ఇందాకటి ఆ కుర్రాడు ఈయన పక్కనే కొద్దిసేపు నిలుచున్న సంగతి ఓ ప్రయాణీకుడికి గుర్తొచ్చింది.

"ఆ గుర్తొచ్చింది. ఎర్రపూల చొక్కా కళ్ళద్దాలు పెట్టుకున్న అబ్బాయే తీసుంటాడు..." అని అన్నాడు.

పాపం ఆ పెద్దమనిషికి దుఃఖం ఆగలేదు. బస్‌లో రకరకాల వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

"మీ నెంబర్ చెప్పండి. ట్రై చేస్తాను. రింగయితే, ఇక్కడే ఎక్కడో ఉన్నట్లు. స్విచ్ ఆఫ్ అయితే మాత్రం ఎవరో కొట్టేసినట్లే" అని అన్నాను. పాపం ఆయన గబగబా నెంబరు చెప్పాడు. నేనా నెంబరుకి డయల్ చేశాను. ఊహించినట్లే స్విచ్ ఆఫ్ అని జవాబొచ్చింది. ఇంకో ఇద్దరు కూడా ప్రయత్నించారు. వారికీ అదే జవాబు. తన ఫోన్‌ని దోచేసారని ఆయనకి అర్థమైంది. ఎవరు తీసుంటారనే దానిపైన చర్చ మొదలైంది. ఇందాకటి ఆ కుర్రాడు ఈయన పక్కనే కొద్దిసేపు నిలుచున్న సంగతి ఓ ప్రయాణీకుడికి గుర్తొచ్చింది.



"ఏది పోయినా దొరుకుతుందేమో కాని, సెల్ పోతే మాత్రం దొరకదు" అన్నారెవరో.

"మీది ప్రీ- పెయిడా, పోస్టు పెయిడా?" అడిగాడో యువకుడు.

"ప్రీ-పెయిడే బాబు, కాని అందులో ఎక్కువ బాలన్స్ లేదు, కాని ఇన్‌స్ట్రుమెంట్ ఖరీదైనది. అదే నా బెంగ" చెప్పాడా పెద్దమనిషి.

"ఎయిర్ టెల్ వాళ్ళకి మెసేజ్ ఇవ్వండి" సలహా ఇచ్చారెవరో.

ఆ పెద్ద మనిషికేం చేయాలో పాలుపోవడం లేదు.

బస్ సోమాజిగూడ దాటి, పుల్లారెడ్డి స్వీట్స్ స్టాపుని సమీపిస్తోంది. నేను లేచి, ఆయనను పిలిచి, "రండి పోలీస్ కంప్లైంట్ ఇద్దాం" అని అన్నాను.

"అరే, ఎందుకన్నా, వేస్ట్! ఏం చేసినా పోయిన సెల్లు మళ్లీ దొరకదు" అన్నాడో వ్యక్తి.

"దొరికినా, దొరక్కపోయినా, కంప్లైంట్ ఇవ్వడం మంచిది" అంటూ నాకు మద్దతునిచ్చాడో ప్రయాణీకుడు. ఆయన బస్ దిగగానే, ఇద్దరం దగ్గరలోని పోలీస్ స్టేషన్‌కి వెళ్ళాం.

ఆయన దగ్గర రసీదులు, 14 - అంకెల నెంబరు భద్రంగా ఉండడంతో, కంప్లైంట్ ఇవ్వడం సులువైంది. కేసు పరిశోధిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

పోలీసు స్టేషన్ నుంచి బయటకు రాగానే, "దొరుకుతుందంటారా?" అని అడిగాడాయన. ఆయన నన్నిప్పుడు ఏకవచనంలో పిలవడం లేదని గ్రహించాను.

"చూడండి. ఈ మధ్య ఒకసారి ఇలాగే, మా కొలీగ్ ఫోన్ ఓ హోటల్లో పోయింది. పాపం ఆ అబ్బాయి ఆశ వదులుకున్నాడు. నేనే బలవంతపెట్టి, పోలీస్ కంప్లైంట్ ఇప్పించాను. రెండు రోజుల తర్వాత, సెకండ్ హ్యాండ్ సెల్ కొనుక్కుందామని చార్మినార్ దగ్గర ఒక కొట్టుకి వెళితే, అక్కడ మా వాడు పోగొట్టుకున్న సెల్లే అమ్మకానికి ఉంది. దాన్ని గుర్తుపట్టి మా కొలీగ్ షాపువాడికి పోలీసు కంప్లైంట్ వివరాలు, ఆ ఫోన్ ఉన్న ఫొటోల వివరాలు చూపించేసరికి, ఆ కొట్టువాడు దాన్ని తిరిగిచ్చేశాడు. ఏమో మీ ఫోన్ విషయంలో కూడా ఇలాగే జరగవచ్చు కదా..."

అని చెప్పి చార్మినార్ దగ్గర ఆ కొట్టు చిరునామా ఆయనకిచ్చాను.

"మీ పక్కనే కూర్చున్నా బావుండేది" అన్నాడాయన సాలోచనగా.

బాహ్య స్వరూపాన్ని బట్టి మనుషులను అంచనా వేయడం పొరపాటని ఆయన తెలుసుకునేసరికి కాస్త ఆలస్యమైంది. ❁

**ఆరు నెలలకు...**



ఆ వీధిలో కుక్కలు తెగ మొరుగుతున్నాయేమిటి? అని అడిగాడు వసంతరావు.
"ఆ వీధిలో దొంగలుపడి ఈరోజుతో సరిగ్గా ఆరు నెలలు పూర్తయ్యిందిలే"

**ఎలా?**

నాన్న ఎక్కడ పుట్టాడమ్మా?
తెనాలిలో
మరి నువ్వు?
బెజవాడలో
మరి నేను
హైదరాబాదులో
మరి మనమంతా? ఎలా కలుసుకున్నాం మమ్మీ?
అనుమానంగా అడిగాడు కొడుకు.



- శ్రీను